## సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో శ్రీ మలయప్ప



తిరుమల, సెప్టెంబర్ 20, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన బుధవారం ఉదయం శ్రీ మలయప్ప స్వామి సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

### సింహ వాహనం – ధైర్యసిద్ధి

శ్రీవారు మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువుల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమయింది. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు నిరూపించారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ముత్యపుపందిరి వాహనంపై స్వామివారు అభయమిస్తారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్స్వామి, తిరుమలచిన్న జీయర్స్వామి, డిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు జియో ట్యాగ్



తిరుమల, సెప్టెంబర్ 20, మనం న్యూస్: తిరుమలలో బ్రహ్మోత్సవాలకు విచ్చేసే చిన్నపిల్లలు తప్పిపోకుండా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవో శ్రీమతి సదా భార్గవి, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్యతో కలిసి జియో ట్యాగింగ్ కట్టడం ప్రారంభించారు.

## టీటీడీ చైర్మన్‌చే గోవింద కోటి పుస్తకాల పంపిణీ

- వినాయక సాగర్‌లో గోవింద కోటి వినాయకుడికి ప్రత్యేక పూజలు



తిరుపతి(టీటీడీ), సెప్టెంబర్ 20, మనం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి తొలి సమావేశంలోనే ప్రవేశ పెట్టిన గోవింద కోటి లిఖిత కార్యక్రమం ఆచరణలోకి తేవడానికి బుధవారం తొలి అడుగుపడింది. వినాయక సాగర్‌లో ఏర్పాటు చేసిన గోవింద కోటి వినాయకుడి సాక్షిగా శాసన స భ్యులు, టీటీడీ చైర్మన్ భూ మన కరుణాకర రెడ్డి భక్తులకు గోవింద కోటి పుస్తకాలు పంపిణీ చేశారు. విఘ్నాలను హరించే వినాయకుడే గోవింద కోటి రాస్తున్నట్లుగా తయారు చేసిన విగ్రహం ఎంతగానో ఆకట్టుకుంది. చైర్మన్ శ్రీకరుణాకరరెడ్డి ముందుగా వినాయకుడి పూజలో పాల్గొన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన మండపం నలువైపులా గోవింద కోటి నామం రాయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వినాయకుడు ప్రజలందరికీ శుభం జయం కలిగించాలని, వేం కటేశ్వర స్వామి, వినాయకుడి ఆశీ స్సులతో తిరుపతి నగరం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని కరుణా కర రెడ్డి ప్రార్థించారు. నగర మే యర్ డాక్టర్ శిరీష, మున్సిపల్ కార్పొ రేషన్ కమిషనర్ శ్రీమతి హరి త, గోవింద కోటి వినాయక విగ్రహ కా న్సెప్టర్ కిషన్ ఇతర అధికారు లు, భక్తులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలో బీటెక్ విద్యార్థులకు యోగాపై అవగాహన కార్యక్రమం



కుప్పం, సెప్టెంబర్ 20, మనం న్యూస్: కుప్పం ముని సిపాలిటీ సంబంధించి ప్రభుత్వ ఆయుర్వేదిక్ యోగా నిర్వాకులు గణేష్ ఇంజనీరింగ్ కాలేజీ నందు బీటెక్ విద్యార్థు లకు యోగపై అవగాహన సద స్సు కార్యక్రమం నిర్వహించా రు విద్యార్థులకు ఆహారపు నియమాలపై క్లుప్తంగా వివరించారు యోగ చేయడం వలన సర్వ వ్యాధి నివారణ చేసుకోవచ్చు అన్ని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.

# ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్
- రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతోనే ఫిష్ ఆంధ్రాహబ్‌ల ఏర్పాటు
- మేయర్





తిరుపతిటౌన్, సెప్టెంబర్ 20, మనం న్యూస్: రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించేలా అన్ని ప్రముఖ నగరాల్లో అందుబాటులోకి తీసురావాలని, ఇతర రాష్ట్రాల్లోనూ ఆంధ్రా ఫిష్ హబ్ ల ద్వారా విక్రయాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఫిష్ ఆంధ్రా – ఫిట్ ఆంధ్రా నినాదంతో ఫిష్ హబ్ ల ఏర్పాటులో భాగంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్ వై) – ఫిష్ ఆంధ్రా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఔట్ లేట్ లకు సబ్సిడీతో కూడిన రుణాలను అందిస్తున్నదని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఫిష్ ఆంధ్రా హబ్ లను ఏర్పాటు చేయాలని సంకల్పించారని అందులో భాగంగా నేడు తిరుపతి నగరంలో రాష్ట్రంలోనే మొదటి ఫిష్ ఆంధ్రా లాంజ్ కు శ్రీకారం చుట్టామని నగరపాలక మేయర్ డా.శిరీషా అన్నారు. బుధవారం ఉదయం స్థానిక



మంగళం రోడ్డు, శ్రీరాం నగర వద్ద ఫిష్ ఆంధ్రా లో భాగంగా లబ్దిదారు భావనా జ్యోతి కొత్తగా ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా లాంజ్ (చేపల అమ్మకం, రెస్టారెంట్ ) ను నగరపాలక మేయర్ శిరీష, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి లు సంయుక్తంగా ప్రారంభిచారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2.12 లక్షల హెక్టార్ లలో ఆక్వా సాగు జరుగుతోందని, ఈరంగంపై మొత్తం 1.38 లక్షల మంది రైతులు ఆధారపడి ఉన్నారని, 2.27 మెట్రిక్ టన్నుల ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే మనరాష్ట్రం మొదటి స్థానంలో వుందని అన్నారు. అలాగే మన జిల్లాలో 75 కిమీ సముద్ర తీర ప్రాంతం, 70 వేల మంది అక్వారంగం పై ఆధార పడివున్నారని అన్నారు. దాదాపు మన జిల్లాలో అక్వాసాగు చుస్తే 2381 హెక్టార్ల పైగా వుందని అన్నారు. మన తలసరి ఆక్వా ఉత్పత్తుల వినియోగం కేవలం 7 కేజీలు గా వుందని, అత్యంత పోషక విలువలు చేపలందు వున్నాయని, ఆరోగ్యవంతగా వుండాలంటే నిపుణల సూచనలమేరకు కనీసం 25 కేజీల తలసరి వినియోగం రావాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఆక్వాలో కనీసం 30 శాతం రాష్ట్ర అవసరాలకు వినియోగించుకునేలా, ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ఫిష్ ఆంధ్రా లాంజ్‌లు తోడ్పడతాయని ఒక మంచి వాతావరణంలో ఏర్పాటు చేయడం సంతోషంగా వుందని మరిన్ని హబ్ లు ఏర్పాటుకు జిల్లాలో ప్రజలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. మేయర్ వివరిస్తూ ఎపిలోని ఆక్వా రైతులు పెద్ద ఎత్తున ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారని, దీనికి తోడుగా డొమెస్టిక్ వినియోగంను కూడా పెంచుకోవాలని, ప్రోత్సహించే విధంగా అందరం భాగస్వామ్యులు కావాలని ఆక్వా రైతులకు చేయూత అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా వుందని అన్నారు. లబ్దిదారు భావనజ్యోతి మహిళా కోటా కింద మంజూరు జరిగిందని జిల్లా కలెక్టర్ , మేయర్ లకు వివరిస్తూ రూ.50 లక్షల యూనిట్ విలువ రూ.30 లక్షల సబ్సిడీ, రూ.1.50 లక్షల పెట్టుబడితో బ్యాంక్ ఆఫ్ బరోడా రుణంగా రూ. 6.50లక్షలు అందిందని, తిరుపతి నగరంలో ఒక మంచి చేపలు, రొయ్యలు వంటివి అమ్మకంతో పాటు రెస్టారెంట్ ఏర్పాటు చేసామని ఆరోగ్యకర ఆక్వా ఉత్పత్తులను నేటినుండి అమ్మకాలు , రెస్టారెంట్ ప్రారంభించిన అందుబాటులోకి తీసురావడానికి ప్రోత్సహించిన అధికారులకు ధన్యవాదాలని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప మేయర్ ముద్ర నారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస నాయక్ , ఎల్.డి.ఎం. సుబాష్ , బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ యాసిన్ బాష , కమిటీ సభ్యులు కిరణ్ కుమార్ , ఎస్.వి.యు ఆక్వాకల్చర్ హెడ్ నాగజ్యోతి, డి పి ఎం ధనుంజయ్ , వి.ఎఫ్.ఎ. సునీల్ కుమార్, హబ్ ఆపరేటర్ రాజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు మెరుగైన పరిష్కారం కోసమే జగనన్నకు చెబుదాం

- జిల్లా కలెక్టర్/గ్రామ స్వరాజ్యం సాకారం చేసి ప్రజల ముంగిటకు పాలన తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే
- ఎమ్మెల్యే శ్రీకాళహస్తి





శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 20, మనం న్యూస్: ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారం కోసమే మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం అని, గ్రామ స్వరాజ్యం సాకారం చేసి ప్రజల ముంగిటకే పాలన తెచ్చిన ఘనత వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే అని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాళహస్తి బియ్యపు మధుసూధన్ రెడ్డి సంయుక్తంగా అన్నారు.బుధవారం స్థానిక శ్రీకాళహస్తి లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ నందు శ్రీకాళహస్తి మండలం, మునిసిపల్ పరిధిలోని ప్రజలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్పందన కార్యక్రమానికి మరింత మెరుగైన రూపమే జగనన్నకు చెబుదాం కార్యక్రమమని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలోనే ప్రజల ముంగిటకు వెళ్లి వారి సమస్యలకు పరిష్కారం అందించే దిశలో ప్రతి వారంలోని బుధవారం, శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థాయిలో మండలాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లా అధికారులు హాజరై పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం ఎంతో శుభ పరిణామమని అన్నారు. ఇందులో భాగంగానే నేడు శ్రీకాళహస్తి మండలం, మునిసిపాలిటీ పరిధిలోని ప్రజల అర్జీలు తీసుకుని పరిష్కరించే దిశగా అధికారులు ఇక్కడికి రావడం జరిగిందనీ, ప్రజలు ఇచ్చిన అర్జీలకు రసీదు ఇచ్చి చర్యలు తీసుకుంటామని, అధికారులపై మరింత బాధ్యత పెరిగిందని నిబద్ధతతో పని చేయాలని అన్నారు. అర్జీల పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేని పరిస్థితిలో అర్జీదారునికి కారణాలు వివరించి అర్జీదారుని సంతృప్తి మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని, ఇంతటి గొప్ప కార్యక్రమం గతంలో ఎన్నడూ జరగలేదని అన్నారు. కేవలం అధికారులే కాకుండా ప్రజా ప్రతినిధులు కూడా ఉంటే సమస్యల పరిష్కారానికి బాగుంటుందని ఇంతటి గొప్ప జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రూపొందించి ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీకాళహస్తి మాట్లాడుతూ గ్రామ, వార్డు స్థాయిలో వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి, వారి పరిధిలోని గృహాల ప్రజలతో వారు సత్సంబంధాలు ఏర్పాటు చేసుకుని వారి బాగోగులు, సమస్యలు తెలుసుకుని వారి ముంగిటకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో అన్ని సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు అందిస్తూ, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సాకారమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల ద్వారా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, దేశం మొత్తం మన రాష్ట్రంలో ఏర్పాటైన వాలంటీర్, సచివాలయం వ్యవస్థ అమలు, ప్రభుత్వం అర్హులైన పేదలకు నిష్పాక్షికంగా, నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం, ఎన్నో విప్లవాత్మక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మన రాష్ట్రం వైపే చూస్తున్నదని అన్నారు. కింద స్థాయి అధికారి నుండి పై స్థాయి అధికారుల వరకు ఎంతో బాధ్యతగా ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే గా తాను ప్రజలకు అధికారులకు అందుబాటులో ఉంటానని, నియోజక వర్గంలోని సమస్యల పరిష్కారం పై అనునిత్యం సుమారు ముప్పై మంది సిబ్బందితో సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడుతూ, పర్యవేక్షణ చేస్తున్నానని, నిబద్ధతతో అధికారులు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వారు కోరారు.మునిసిపల్ ఛైర్మన్ పార్థసారథి మరియు శ్రీ కాళహస్తీశ్వర దేవాలయ ఛైర్మన్ అంజూరి శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్ జగన్ గారి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, పేదలకు లబ్ది చేకూరుస్తున్నారని కొనియాడారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీకాళహస్తి రామారావు, మునిసిపల్ కమీషనర్ రమేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డికి ఒక్క ఓటు పడదు

- చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ముస్లింలు కళ్ళకు గంతులు కట్టుకొని మోకాళ్లపై నిరసన
- చంద్రబాబు నాయుడు పై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి
- ముస్లిం మత పెద్దలు మైనార్టీ నాయకులు
- రిలే నిరాహార దీక్షలో పెద్ద ఎత్తున ప్రార్థనలు
- నియోజకవర్గ పరిశీలికులు గాజుల ఖాదర్ బాషా



కుప్పం, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి కి ముస్లింలు ఒక్క ఓటు కూడా వేయరు అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారుబుధవారం నాడు చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని రిలే నిరాహార దీక్షలో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొని ప్రార్థనలు జరిపి మోకాళ్లపై కళ్లకు గంతులు కట్టుకొనినిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ. దర్గాలు, మసీదులు,. ఖబరస్థాన్లు, ఈద్గాలు, ముస్లిం ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల నిర్మాణం కోసం టీడీపీ ఒక్కో జిల్లాకు ఏడాదికి రూ.2.50 కోట్లు మంజూరు చేస్తే జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది అన్నారు షాదీఖానాలకు నిధులు కేటాయించకుండా, పెండింగ్ పనులు పక్కన పెట్టి నిరపయోగంగా మార్చారన్నారు. టీడీపీ 15 లక్షల కుటుంబాలకు ఏటా రంజాన్తోఫా అందిస్తే జగన్ రద్దు చేసి పండట పూట జగన్మోహన్ రెడ్డి పస్తులు ఉంచారన్నారుమైనారిటీలకు జగన్ చేసిందేమేమి లేక తప్పుడు లెక్కలు చెప్పి తిమ్మిని బమ్మిని చేసి ముస్లీంలకు థోకా చేస్తున్నారని చెప్పారు మైనార్టీ వధువులకు పెళ్లి కానుక లక్షకు పెంచుతానని హామీనిచ్చి నేటికి ఒక్కరికి ఒక్క రూపాయి ఒక్కరికి అందించలేదు అని తీవ్రంగా దుయ్యబట్టారుఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చిన జగన్ మాట తప్పి మడమ తిప్పారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు. ఒక్క మైనారిటీ కూడా లోన్ ఇవ్వలేదు. అని తెలియజేశారు ఒకపక్క విదేశీ విద్యను నిర్వీర్యం చేశారు. ముస్లీం ఆడబిడ్డలకు రక్షణ కరువైంది. మూడున్నరేళ్లల్లో దాదాపు 48 దాడులు జరిగినా ప్రభుత్వం ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదు. అన్నారు. దాదాపు 10 మంది మైనార్టీలను హత్య చేసిన వైసీపీ నాయకులపై ఇంత వరకు జగన్ రెడ్డి చర్యలు తీసుకోలేదు అని చెప్పారు. ఉర్దూ భాషాభివృద్ధికి చర్యలు సూన్యం. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం చేస్తున్నారు. జగన్ సొంత జిల్లా కడపలోనే వక్ఫ్ భూములు ఆక్రమించుకున్న దుస్థితి ఏర్పడిందన్నారు. టీడీపీ ప్రభుత్వం రూ.25 కోట్ల వ్యయంతో కడపలో హజ్ హౌస్ నిర్మాణాన్ని చేపట్టి 90 శాతం పూర్తి చేస్తే జగన్ రెడ్డి సొంత నియోజకవర్గంలోనైనా మూడున్నరేళ్లుగా పట్టించుకోలేదు. రూ.10 కోట్లు కూడా ఖర్చు చేయలేక పోయారు. రూ.80 కోట్లతో విజయవాడలో హజ్ హౌస్ ఏర్పాటుకు చంద్రన్న ప్రభుత్వం పూనుకోగా జగన్ రెడ్డి ప్రభుత్వం పక్కన పెట్టింది. మైనారిటీల అభివృద్ధి కోసం టీడీపీ అమలు చేసిన 10 పథకాలను జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసింది. మైనారిటీల ఊచకోత చేస్తున్న జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ఒక్క మైనారిటీ ఓటు జగన్ రెడ్డికి పడదు అని గాజుల ఖాదర్ బాషా తెలియజేశారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సర్దార్ ఆన్సర్, ఇదయతుల్లా, అబ్దుల్ మునాఫ్,రఫీ ,ఆదిల్ భాష, అబ్దుల్ సలాం, భాష గుడిపల్లి షంషీర్, ఉమర్ జాలు ఇస్మాయిల్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తొట్టంబేడులో పోతుగుంట రాజేష్ ఆత్మీయ సమావేశాలు



తొట్టంబేడు, సెప్టెంబర్ 20, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు, దివంగత నేత పోతుగుంట గురవయ్యానాయుడు కుమారుడు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు బుధవారం తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగ, చేమూరు గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ఆ గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతకు మునుపు వినాయకుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఇక కొత్తకండ్రిగ, చే మూరు గ్రామాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక తన తండ్రి పోతుగుంట గురవయ్యానాయుడుతో స్థానికులకు ఉన్న జ్ఞాపకాలను రాజేష్ నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గున్నయ్య, రాజా, సుబ్బు, గురువారెడ్డి, చంద్రయ్య, రమణయ్య, రాఘవరెడ్డి, సురేష్, వీరస్వామి, వెంకటసుబ్బయ్య, క్రిష్ణయ్య, గురవయ్య, సుబ్రహ్మణ్యం, సోమశేఖర్, ముని రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో వైభవంగా కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన బుధవారం ఉదయం అనంత తేజోమూర్తి అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి యోగ నరసింహుని అవతారంలో సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. వాహనం ముందు అశ్వాలు, వృషభాలు న డుస్తుండగా, భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ అంగరంగ వైభవంగా ముందుకు సాగింది. సింహ వాహనధారుడైన శ్రీవారికి భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. స్వామి వారి వాహన సేవలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, లక్ష్మి దంపతులు, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఆలయ ఈవో సుబ్రమణ్యం రెడ్డి, కంకణ భట్టార్ గిరిధర్ భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ పార్లమెంట్‌లో బిల్లు పెట్టండి

- ఎస్సీ ఇన్చార్జి ఉమాపతి

బంగారు పాల్యం, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : ఈనెల 18వ తేదీ నుండి 22.వ తేదీ వరకు జరుగు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ బిల్లు పెట్టాలని పూతలపట్టు ఎస్సి దళిత దళిత నాయకులు ఇన్చార్జి ఉమాపతి బంగారుపాలెం మండలంలోని ఎమ్మార్వో కార్యాలయము ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి బిల్లు పెట్టే విధంగా ముందుండాలని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేసేంతవరకు ఈ రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తామని అన్నారు. అలాగే నేడు చిత్తూరు కలెక్టరేట్ ముందు వారి ఎత్తున ధర్నా కార్యక్రమం నేను ఇస్తామని తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేసే విధంగా చూడాలని అన్నారు. ఎం ఉమాపతి. పి ఉమాపతి. రాజా. నాగభూషణం. పార్వతి. పలువురు ఎస్సీ ఎస్టీలు పాల్గొన్నారు.

# జగన్ లాంటి ఫ్యాక్షనిస్టు రాజకీయాలకు పనికి రాడు

- జగన్ పోలీసుల్ని ప్రైవేట్ సైన్యంగా మార్చుకున్నారు
- చంద్రబాబుపై కుట్రలు ఆపకపోతే ప్రజలే తిరగబడతారు



కుప్పం, సెప్టెంబర్ 20, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టు ను ఖండిస్తూ చంద్రబాబు బాబు నాయుడు గారిని వెంటనే విడుదల చేయాలని బాబు కోసం మేము సైతం అంటూ కోన సాగుతున్న రిలే నిరాహారదీక్షలో తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూరాబోయే ఎన్నికల్లో వైకాపాకు భారీ ఓటమి తప్పదని అన్ని సర్వేల్లో తేటతెల్లమైందని.. దీంతో జగన్ పిచ్చిపట్టినట్లు ప్రవరిస్తూ రాష్ట్రాన్ని భయానకంగా మార్చేస్తున్నారని.. జగన్ లాంటి ఫ్యాక్షనిస్టు రాజకీయాలకు పనికిరాడని తెలుగుదేశం నాయకులు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాస్వామ్యమో, ఫ్యాక్షనిజమో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల అరెస్టులు, నిర్బంధాలు లేని రోజు ఏదో చెప్పాలని ప్రభుత్వానికి సూటి ప్రశ్న సంధించారు. నాటి నియంతలు అందర్నీ మించిన రీతిలో జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ఇదేమని ప్రశ్నించడానికి కూడా అవకాశం లేకుండా పోలీసుల్ని ప్రైవేట్ సైన్యం మాదిరిగా ప్రజలపైకి ఉసిగొల్పుతున్నారని మండిపడ్డారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఎక్కడా చూసినా కూల్చివేతలు, అరెస్టులు, నిర్బంధాలు, దాడులు, హత్యలు తప్ప ఈ ప్రభుత్వం చేస్తోంది ఏంటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రతిపక్షాల మాట తర్వాత కనీసం ప్రజల ప్రాథమిక హక్కులు కూడా గౌరవించని ఇలాంటి ముఖ్యమంత్రిని చరిత్రలో ఎక్కడా చూడలేదు, ఇకపై చూడబోము ఏమో అని అన్నారు. ఏ ప్రజల కోసం, ఏ ప్రజల చేత ఎన్నుకోబడ్డారో అదే ప్రజలంటే భయంతో ఆమడదూరం పారిపోతున్న ఇలాంటి ముఖ్యమంత్రి మరెక్కడా ఉండరన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, జైలుకు పంపించడం తప్ప చేసిందేమీ లేదని పేర్కొన్నారు. జగన్రెడ్డి క్రూర మనస్తత్వం ఉన్నవారు కాబట్టే ప్రజల మనిషి చంద్రబాబును అక్రమంగా జైలులో నిర్బంధించారని మండిపడ్డారు. చంద్రబాబుపై కుట్రలు ఆపకపోతే వైకాపా ప్రభుత్వంపై ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుందని.. ఆ పరిస్థితి తెచ్చుకోకుండా జగన్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. చంద్రబాబు నిజాయతీని ఎవరూ ప్రశ్నించలేరని.. కడిగిన ముత్యంలా అన్ని కేసుల నుంచి నిర్దోషిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ యంత్రాంగం భక్షకులుగా మారి ప్రజలను భయపెడుతున్నారని.. సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు అధికార పార్టీ దెబ్బకు ఠారెత్తి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించాలంటే భయం.. భయంగా గడపాల్సి వస్తోందని ప్రజలంతా ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. రాష్ట్రంలో ఆ హక్కులను పాలకులు హరించేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, సీఐడీతో మాట్లాడే వారి గొంతునొక్కి భయకంపితులను చేస్తున్నారన్నారు. బెయ్యి వచ్చిన వ్యక్తి సీఎంగా కొనసాగడం ఇక్కడ తప్ప దేశంలో మరెక్కడా లేదన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులకు వైకాపాతో పాటు భాజపానూ నిందిస్తున్నారని వ్యాఖ్యానించారు. 2024లో అధికారంలోకి వచ్చేది తెదేపా ప్రభుత్వమే అని.. అరాచక వైకాపా నేతలకు తప్పకుండా రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని వ్యాఖ్యానించారు.



## వినాయకసాగర్‌లో నగరపాలక సంస్థ ఏర్పాట్లు బాగున్నాయి

- టీటీడీ చైర్మెన్ భూమన
- నగరపాలక లడ్డుకి 8 లక్షలు
- మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 20, మనం న్యూస్: తిరుపతి న గరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహంతో బా టు, వినాయకసాగర్లో నిమజ్జనం ఏర్పాట్లు వరకు చక్కగా నిర్వహిస్తున్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు చైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని మూడవ రోజు సందర్భంగ నిమజ్జనం నిర్వహించే కార్యక్రమంలో బుధవారం టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణలు పూజలు నిర్వహించి నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగల్లో మూడవ రోజు నిమజ్జనానికి మొదటి పెద్ద విగ్రహంగా తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ తరుపున విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెల్లి, ఆధునికరించిన వినాయకసాగర్లో నిమజ్జనం చేయడం అభినందనీయమన్నారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించి మూడవరోజు సందర్భంగా నిమజ్జనం నిర్వహించడం జరిగిందన్నారు. వినాయకుని వద్ద వుంచిన లడ్డూ ప్రసాదాన్ని ఈ సంవత్సరం మునిసిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్ జనార్ధన్ రెడ్డి వేలంలో 8 లక్షలకు పాట పాడుకొని దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. వినాయకసాగర్లో నిమజ్జనం కొరకు వచ్చే విగ్రహాల కొరకు మంచినీరును నింపడం జరిగిందని, కొలనులో తెప్పలను వుంచడం, రిస్కూ టీములను ఏర్పాటు చేయడం, వచ్చే భక్తులకు త్రాగునీరు ఏర్పాటు చేయడం, రాత్రుల్లో కూడా నిమజ్జనానికి లైటింగ్ పెట్టించడం జరిగిందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నరేంద్రనాథ్, నారాయణ, కోటేశ్వరమ్మ, దూది కుమారి, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంధ్రరెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, నాయకులు దేవదానం, వెంకటమునిరెడ్డి, తలారి రాజేంద్ర, అమరనాథ్ రెడ్డి, దాసం ప్రసాద్ రాజు, దుర్గం నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

- నారాయణ హృదయాలయ వైద్యులచే 436 మందికి స్క్రీనింగ్
- 18 మందికి జబ్బు నిర్ధారణ, శస్త్ర చికిత్సకు రెఫర్ చేసిన వైద్యులు




మదనపల్లె క్రైమ్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) మరియు విజయభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సంయుక్తంగా స్థానిక సొసైటీ కాలనీలోని విజయభారతి హై స్కూల్ నందు బుధవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. గుండె వైద్యంలో ప్రఖ్యాతి గాంచిన నారాయణ హృదయాలయకు చెందిన వైద్య నిపుణులు నక్సల్ టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ మంజునాథ్ బాబు, క్లినికల్ కార్డియాలజిస్టు డాక్టర్ కిరణ్ కుమార్ లతోపాటు నారాయణ హృదయాలయ టెక్నీషియన్స్ ఈ వైద్య శిభిరంలో పాల్గొన్నారు. ఈ వైద్య శిభిరానికి 336మంది హాజరుకాగా, వీరికి ఈసీజీ, ఎకో, బి.పి, షుగర్ వంటి గుండె పరీక్షలు చేసి, గుండె వైద్య నిపుణులు స్క్రీనింగ్ చేశారు. 18 మందికి గుండె జబ్బులు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో వారిని శస్త్ర చికిత్సల కోసం నారాయణ హృదయాలయకు రెఫర్ చేశారు. వీరిలో డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి, నారాయణ హృదయాలయ కోలార్ బ్రాంచ్ నందు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తామని వైద్య నిపుణులు తెలిపారు. విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతు, బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ లతో కలిసి డాక్టర్ మంజునాథ్ బాబు, డాక్టర్ కిరణ్ కుమార్, బీజేపీ నేత చల్లపల్లి నరసింహారెడ్డిలు ఈ వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డాకర్ మంజునాథ్ బాబు మాట్లాడుతూ ఇది భారతీయ అంబేద్కర్ సేన నిర్వహిస్తున్న 16వ ఉచిత గుండె వైద్య శిభిరమని, ఇప్పటి వరకూ జరిగిన 15 వైద్య శిభిరాలలో నాలుగు వేల మందికి స్క్రీనింగ్ చేశామని, ఇందులో గుండె జబ్బులు ఉన్నట్లు నిర్ధారణ కాబడిన 436 మందికి వివిధ రకాల సర్జరీలు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక జీవన విధానంలో గుండె జబ్బుల బారిన పడే వారి సంఖ్య ఎక్కువైందని, కావున గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నలభై ఏళ్లకు పైబడిన వాళ్ళు కనీసం ఆరు నెలలకొకసారి గుండె పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గుండె జబ్బులు ప్రణాంతకమే అయినా, ప్రస్తుతం మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని, సరైన సమయంలో జబ్బును గుర్తించి, వైద్యం చేయించుకుంటే, ప్రాణాపాయస్థితి నుండి సులభంగా బయటపడవచ్చునని తెలిపారు. ఈ వైద్య శిభిరం ఏర్పాటు చేసిన భారతీయ అంబేడ్కర్ సేన వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్, విజయభారతి హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతు లను వీరు అభినందించారు. అనంతరం గుండె వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్ బాబు, డాక్టర్ కిరణ్ కుమార్, వైద్య శిభిరాల ఇంచార్జి నరేష్, ఎకో టెక్నీషన్ లు మనోజ్, కుబ్రా, ఈసీజీ టెక్నీషన్ లు అఖిలా, హేమ, షుగర్ టెక్నీషన్ దీపూ లను నిర్వాహకులు సేతు, శివప్రసాద్‌లు దుస్సాలువలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో విజభారతి ప్రిన్సిపాల్ రెడ్డిరాణి, సిబ్బంది నిషిత, సాయిశేఖర్ రెడ్డి, అనిత, ఎ. ఆర్. సురేష్, ఎం.సి.టీ.వీ కిరణ్ లతోపాటు భారతీయ అంబేడ్కర్ సేన నాయకులు ముత్యాల మోహన్, గిన్నెల మనోహర్ రెడ్డి, రాయల్ సూర్య, రవిశంకర్, రెడ్డిప్రసాద్ తదితరులతోపాటు విజయభారతి సిబ్బంది, విద్యార్థుల కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయకుని మండపంలో షార్ట్ సర్క్యూట్

- రూ. 5 లక్షల వరకు ఆస్తినష్టం

మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 20, మనం న్యూస్ : మదనపల్లె పాయి రామన్న వీధిలో వినాయకుని మండపంలో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. సుమారు రూ. 5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. బా ధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పట్టణంలోని పాయి రామన్నవీధిలో స్థానికులు వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహం ఇరువైపులా వుడ్ వర్క్ షాపు, బార్బర్ షాప్ లు వున్నాయి అర్ధరాత్రి వేల మండపంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు వ్యాపించడంతో మండపం కాలిపోగా రెండు వైపులా ఉన్న దుకాణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. బుదవారం జరిగిన ఈ సంఘటనలో సుమారు రూ. 5 లక్షల వరకు నష్టం జరిగిందని కొయ్యల షాప్ మహ్మద్ రఫీ, బార్బర్ షాప్ రవీంద్రలు వెల్లడించారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలను అదుపు చేయడంతో భారీ ప్రమాదంతో ఆస్తి నష్టం కూడా తగ్గింది.

## తవణంపల్లి ఎంపీపీగా పట్నం ప్రతాపరెడ్డి




బంగారుపాలెం/తవణంపల్లి, సెప్టెంబర్ 20, మనం న్యూస్: తవణంపల్లి మండలం ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బుధవారంవైయస్సార్ పార్టీ నాయకులు తెలిపారు. పట్టణం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి రాజకీయ నాయకున్ని అధికారులను కలుపుకుపోయి ప్రజలకు అన్ని కలువ పోయి సాగిస్తామని అన్నారు. ఇందులో తవణంపల్లి మండలంలోని పంచాయతీ సర్పంచులకు ఎంపీటీసీలకు పలు రాజకీయ నాయకులకు అధికారులకు అన్ని విధాల సాగరసమని అన్నారు. అనంతరం ఎంపీపీగా ఎన్నికైన ప్రతాపరెడ్డికి జేపీ మెడికల్ షాప్ యజమాని. పలు నాయకులు సత్కరించి పూల మాలవేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## భర్త విడాకులు అడుగుతున్నాడని ఆత్మహత్యాయత్నం



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 20, మనం న్యూస్ : విడాకులు ఇమ్మని భర్త వేధింపులకు గురి చేయడంతో మనస్థాపం చెంది ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడింది. కురబలకోట మండలం తెట్టు పంచాయతీ మండెంవారిపల్లికి చెందిన రామచంద్ర కుమార్తె మమత (20) అదే గ్రామానికి చెందిన భాస్కర్ కుమారుడు చంద్ర శే ఖర్‌లు 2022 ఫిబ్రవరిలో పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పట్లో రూ. లక్ష నగదు, 220 గ్రాముల బంగారు నగలు కట్న కానుకలుగా ఇచ్చారు. కొద్ది రోజులపాటు దంపతుల కాపురం సజావుగా సాగింది. ఆ తరువాత మమతకు అత్తింటి వేధింపులు మొదలయ్యాయి. పుట్టింటి నుంచి అదనపు కట్నం తీసుకురావాలని, లేకుంటే విడాకులు ఇవ్వాలని అత్తింటి వేధింపులు ఎక్కువ కావడంతో మంగళవారం రాత్రి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన స్థానికులు బాధితురాలిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్తింటి వేధింపులు భరించలేకే తన కుమార్తె ఆత్మహత్యకు యత్నించిందని బాధితురాలి తండ్రి రామచంద్ర పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

## వేడుకగా వినాయక నిమజ్జనం



బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాల నిమిజ్జనం కార్యక్రమం బుధవారం వేడుకగా నిర్వహించారు. కారణిలో గ్రామ పెద్దలు, గోపాల్, రవి, విష్ణు, మదన్, మోహన్, పూర్ణేశ్, సుబ్రహ్మణ్యం తదితరుల సమక్షంలో వినాయక విగ్రహ నిమజ్జనం నిర్వహించారు.


## టిడిపి, జనసేన పార్టీ బాయ్ బాయ్..


- 2024 ఎన్నికల్లో కలసికట్టుగా పని చేద్దాం
- మండల పార్టీ అధ్యక్షులు జనసేన పార్టీ అధ్యక్షులు



బంగారుపాలెం, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలిసి కట్టగా పనిచేద్దామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి. జయప్రకాష్. జనసేన పార్టీ మండల అధ్యక్షులు కోడి చంద్ర శాంత మూర్తులు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మురళీమోహన్ ను అత్య దిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కానుక ఇచ్చి ముఖ్యమంత్రిగా చూడవే మన అందరి బాధ్యత అన్నారు. ఇందులో భాగంగా పూతలపట్టు నియోజకవర్గం లో బంగారుపాలెం మండలంలోని ప్రజలకు వెంటనే అప్పటికప్పుడు పరిష్కరించే విధంగా తెలుగుదేశం పార్టీ ముందుంటుందని అన్నారు. అలాగే మండలంలోని ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు అంశాలు పైన ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేసే విధంగా చూడడమే తెలుగుదేశం పార్టీ ఉద్దేశం అని అన్నారు. మండల ఉపాధ్యక్షులు జనార్ధన్ గౌడ్. తెలుగు యువత రమేష్. రమణ. బాబు. చిన్నయ్య. కమలాడ్ రెడ్డి. లోకనాథ నాయుడు. హేమచంద్ర. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ముత్యపు పందిరి వాహనంపై కాళీయమర్దన అలంకారంలో శ్రీ మలయప్ప





తిరుమల, సెప్టెంబర్ 20, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు బుధవారం రాత్రి శ్రీ మలయప్పస్వామి వారు శ్రీదేవి, భూదేవితో కలిసి కాళీయమర్ధన అలంకారంలో దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

### ముత్యపుపందిరి వాహనం

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు రాత్రి శ్రీ మలయప్పస్వామివారు ముత్యపుపందిరి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను తెలియజేస్తుంది. శ్రీకృష్ణుడు ముక్కుపై, మెడలో ముత్యాల ఆభరణాలు ధరించినట్టు పురాణాల్లో ఉంది. ఆదిశేషుని పడగలను ముత్యాల గొడుగాపూనిన స్వామివారిని దర్శించినా, స్తోత్రం చేసినా సకల శుభాలు కలుగుతాయని పురాణ ప్రశస్తి. చల్లని ముత్యాలకింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూర్చుతుంది. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్స్వామి, తిరుమల చిన్నజీయర్స్వామి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి, జెఈవోలు శ్రీమతి సదా భార్గవి,వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, డిఎల్వో వీర్రాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.


## గొడుగుల ఊరేగింపులో భక్తులు కానుకలు ఇవ్వకండి

- టీటీడీ

తిరుమల, సెప్టెంబర్ 20, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవనాడు అలంకరించేందుకు చెన్నై నుంచి తిరుమలకు చేరుకునే గొడుగుల ఊరేగింపులో భక్తులు ఎలాంటి కానుకలు అందించరాదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. భక్తులు అందించే కానుకలు టీటీడీకి చేరవని, కానుకలతో టీటీడీకి ఎలాంటి సంబంధమూ లేదని తెలియజేస్తోంది. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుంచి గొడుగులను ఊరేగింపుగా తిరుమలకు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గొడుగులు సెప్టెంబరు 21న తిరుమలకు చేరుకుంటాయి.

## గణేష్ మహారాజ్ కి జై

- నిమజ్జనానికి వెళుతున్న గణేశునికి భక్తుల జేజేలు



తిరుపతి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : వినాయక విగ్రహాన్ని నిమజ్జనకు తీసుకెళ్తూ జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ జేజేలు కొడుతూ తీసుకెళ్లారు.లీలామహల్ సమీపంలోని ఎర్రమిట్టలోని శివ జ్యోతి నగర్ యువకులు స్థానికులు తీసుకెళ్తూ గణేష్ మహారాజ్ కీ జై గణేష్ మహారాజ్ కీ జై అంటూ నినాదాలతో భక్తి శ్రద్ధలతో నిమర్జనంకు తీసుకెళ్లారు.

